


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జూలై 6, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## వారం రోజుల జిల్లా పర్యటనల తర్వాత
# రేపు అమరావతికి సీఎం చంద్రబాబు

నాలుగు జిల్లాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

హీరో, జేఎస్‌డబ్ల్యూ వంటి సంస్థలతో వేల కోట్ల పెట్టుబడులకు అంకురార్పణ

కుప్పంలో 3 రోజుల పాటు 30కి పైగా ప్రాజెక్టుల ప్రారంభం

సోమవారం నుంచి ఆర్టీజీఎస్, ఇతర సమీక్షలతో సీఎం బిజీ

ముఖ్యమంత్రి చంద్రబాబు వారం రోజుల సుదీర్ఘ జిల్లాల పర్యటనను ముగించుకుని సోమవారం అమరావతికి తిరిగి రానున్నారు. క్షణం తీరిక లేకుండా నాలుగు జిల్లాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, సోమవారం నుంచి పరిపాలనపై దృష్టి సారించనున్నారు. సచివాలయానికి చేరుకోగానే ఆర్టీజీఎస్, మూడు ఆర్థిక ప్రాంతాల (ఎకనమిక్ రీజియన్లు) అభివృద్ధిపై సమీక్షలు నిర్వహించనున్నారు. ఈ నెల 1న అమరావతి నుంచి బయలుదేరిన సీఎం చంద్రబాబు నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు జిల్లాల్లో విస్తృతంగా పర్యటించారు. నెల్లూరు జిల్లా గూడూరులో 'పేదల సేవలో'

(మిగతా 2వ పేజీలో)



## హర్మూజ్ లో ప్రయాణించే
# నౌకలకు రుసుం.. మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!

హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై సేవా రుసుం వసూలు చేయనున్న ఇరాన్

అమెరికాతో కుదిరిన 60 రోజుల ఉచిత ప్రయాణ గడువు ముగిశాక ఈ నిర్ణయం అమలు

ఇవి టోల్ ఫీజులు కావని, భద్రతా సేవల కోసమే వసూలు చేస్తున్నామని వెల్లడి

తమకు మద్దతిచ్చిన స్నేహ దేశాలకు రుసుములలో ప్రత్యేక రాయితీలు ఇస్తామని ప్రకటన

ప్రపంచ ఇంధన వాణిజ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై సేవా రుసుములు వసూలు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో కుదుర్చుకున్న 60 రోజుల ఉచిత ప్రయాణ ఒప్పందం ముగిసిన తర్వాత ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, కష్టకాలంలో తమకు మద్దతుగా నిలిచిన స్నేహపూర్వక దేశాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని తెలిపింది. చైనాలోని ఇరాన్ రాయబారి అబ్దొల్‌రెజా రహ్మానీ ఫజ్లీ శనివారం బీజింగ్‌లో జరిగిన వరల్డ్ పీస్ ఫోరంలో ఈ వివరాలు

(మిగతా 2వ పేజీలో)



## ఖవాజా ఆసిఫ్ కు మతిస్థిమితం తప్పింది
## పాక్ మంత్రి వ్యాఖ్యలకు భారత్ కౌంటర్



మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారంపై పాక్ మంత్రి అనుమానాలు

పాక్ మంత్రి ఖవాజా ఆసిఫ్‌ను మానసిక రోగిగా అభివర్ణించిన భారత్

అసూయతోనే పాక్ మంత్రి అర్థంలేని వ్యాఖ్యలు చేస్తున్నారని కౌంటర్

పర్యావరణ పరిరక్షణకు మోదీ సేవలకు గాను ఈ అవార్డు ప్రదానం

## హోంశాఖలో
## 7,437 ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు




నియామక ప్రక్రియకు శ్రీకారం

టీఎస్‌ఎల్‌పీఆర్‌బీకి ప్రభుత్వ ఆదేశాలు

ఖాళీల వివరాల సేకరణ

పోలీస్‌తోపాటు ఇతర శాఖల్లోనూ పోస్టులు

వివరాలు రాగానే నోటిఫికేషన్

రోస్టర్, కేడర్ వారీగా కసరత్తు

## విజయవాడ - హైదరాబాద్ హైవేపై ఘోర ప్రమాదం..
## చిన్నారితో సహా నలుగురు మృతి

కారును వెనుక నుంచి ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు

చిన్నారితో సహా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

నల్గొండ జిల్లా చిట్యాల మండలం వద్ద ఘటన

ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




## మెట్రో నిర్ణయాలపై కేంద్రానికి
# సీఎం అల్టిమేటం

జూన్ 24 నిర్ణయాలే అమలు చేయాలి

ఎస్‌పీవి క్యాప్స్‌కు వెంటనే బాధ్యతలు

తొలి, రెండో దశలు పరస్పర అనుసంధానం

జాప్యంతో వ్యయం పెరిగే ప్రమాదం

కేంద్రమంత్రులు ఖట్టర్, కిషన్‌రెడ్డికి లేఖలు

వెంటనే జోక్యం చేసుకోవాలి

పనుల వేగం పెంచాలి: సీఎం రేవంత్



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు తొలి దశ, రెండో దశ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్ణయాల అమలులో జాప్యం కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో పాటు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డికి ఆయన లేఖలు పంపారు. మెట్రో తొలి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, రెండో దశ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలపడం రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలని సీఎం పేర్కొన్నారు. గత జూన్ 24న కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డితో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తుచేశారు. మెట్రో తొలి దశ ప్రాజెక్టు విలువ, ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడంతో పాటు రెండో దశ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణపై అధ్యయనం చేసే బాధ్యతలను

(మిగతా 2వ పేజీలో)



## కాళేశ్వరం వైఫల్యానికి
## బీఆర్ఎస్‌దే బాధ్యత

ఘోష్ కమిషన్ నివేదిక కూడా అదే చెప్పింది

నీటిని నిల్వ చేస్తే అది మరింత ప్రమాదకరం

2027 నాటికి పునరుద్ధరణ లక్ష్యం

మరమ్మతులు వేగవంతం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల రూపకల్పన, నిర్మాణం, వైఫల్యం అన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని, వాటికి అప్పటి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్‌తో పాటు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదికలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశాయని పేర్కొన్నారు. అయినప్పటికీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం "ఉల్టా చోర్ కొత్వాల్‌కో డాంటే" అన్న చందంగా ఉందని మండిపడ్డారు. కాళేశ్వరం బరాజ్‌ల భద్రతపై ఎన్డీఎస్ఏ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని, ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని నిల్వ చేయొద్దని స్పష్టంగా సూచించిందని

(మిగతా 2వ పేజీలో)



## కాళేశ్వరం వారం అప్పగించండి..
## నీళ్లు పారించి చూపిస్తాం

ప్రభుత్వానికి కేటీఆర్ బహిరంగ సవాల్

మేడిగడ్డను బాగు చేస్తామన్న కేటీఆర్

రైతులను శిక్షిస్తున్నారని విమర్శ

లక్ష క్యూసెక్కులు సముద్రానికే

పంప్‌హౌస్‌లు వెంటనే ప్రారంభించాలి

అడ్డుకుంటే ప్రాజెక్టు ముట్టడిస్తాం: కేటీఆర్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ధైర్యం ఉంటే వారం రోజుల పాటు ప్రాజెక్టును తమకు అప్పగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు పూర్తి చేసి, గోదావరి జలాలను తెలంగాణ అంతటా పారించి చూపిస్తామని అన్నారు. అవసరమైతే అధికారం తిరిగి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే అప్పగిస్తామని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం తెలంగాణకు వరమైతే, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రానికి శనేశ్వరంలా మారిందని విమర్శించారు. కన్నెపల్లి నుంచి గోదావరి నీటిని ఎత్తిపోసే

(మిగతా 2వ పేజీలో)

## వివాహ మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన- బండారు మనుదీప్



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

మహేశ్వరం పట్టణ కేంద్రంలో సుమంగళ కన్వెన్షన్ హాల్లో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త, బిజెపి గిరిజన మోర్చా మహేశ్వరం మండల అధ్యక్షులు ఆంగోత్ కృష్ణ నాయక్ కుటుంబ సభ్యుల రుక్మిణి –వెంకటేష్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్, సీనియర్ జర్నలిస్ట్ గణేష్ సాగర్, ప్రముఖ రియాల్టర్ కృష్ణారెడ్డి, ఆంగోత్ కృష్ణ నాయక్ స్నేహితులు, బంధువులు తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు

## చిన్నారి హారిక జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించిన - డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఒక నిరుపేద చిన్నారి హారిక జన్మదిన సందర్భంగా వారికి అండగా ఉంటూ అనాధ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారి హారిక కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అనాధలకు, నిరుపేదలకు మా సమితి అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరిలో తారక రాముడికి స్వాగతం పలికిన- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో వివేరా హోటల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కాళేశ్వరం ప్రాజెక్టు (కన్నెపల్లి) సందర్శన నిమిత్తం భువనగిరి వివేరా హోటల్ లో స్వాగతం పలికిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు స్వాగతం పలికారు

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 5 :

బాచుపల్లిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు.గార్డ్ ఆఫ్ ఆనర్, పాఠశాల పతాకావిష్కరణ, దీపప్రజ్వలన, ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుదేష్ణ మీరాల్ అతిథులకు స్వాగతం పలుకుతూ, విలువలతో కూడిన నాయకత్వాన్ని పెంపొందించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు శాస్త్రీయ నృత్యం, ఇన్వెస్టిచర్ ప్రాముఖ్యతను చాటిచెప్పే ప్రత్యేక ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. నూతన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి నాయకత్వ ప్రమాణం చేయించారు. హౌస్ కెప్టెన్లు తమ హౌస్‌ల లక్ష్యాలు, విజయాలను వివరించగా, విద్యార్థి నాయకులు పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఎవరికీ కంటి సమస్యలు ఉండొద్దు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 05 మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ కంటి సమస్యలతో బాధపడకూడదన్నదే తన లక్ష్యమని, ప్రతి ఒక్కరికీ ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.చౌటుప్పల్ మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ లోని తన మాతృమూర్తి 'కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఫీనిక్స్ ఫౌండేషన్,శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన 15వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు 14 విడతల్లో 10,444 మందికి కంటి పరీక్షలు చేసి, 2,325 మందికి ఉచితంగా ఆపరేషన్లు పూర్తి చేయించామని, 4,557 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని తెలిపారు.భవిష్యత్తు లో 10 వేల మందికి కంటి శస్త్రచికిత్సలు చేయించడమే టార్గెట్‌గా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తాజా 15వ విడత శిబిరంలో 1,210 మందికి పరీక్షలు నిర్వహించగా, 208 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు. నియోజకవర్గ ప్రజలకు పెద్దకొడుకులా అండగా ఉంటానని, ధైర్యంగా వెళ్లి ఆపరేషన్లు చేయించుకోవాలని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఉచిత శిబిరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రైవేటు పాఠశాలల దోపిడీపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి

### పుస్తకాలు, నోట్‌బుక్స్, షూస్, టై, బెల్ట్ పేరుతోదందా తల్లిదండ్రుల రక్తం పీలుస్తున్న ప్రైవేట్ విద్యా మాఫియా



దేవరకొండ జూలై 05 వార్త మిర్రర్::దేవరకొండ నియోజకవర్గంలోని పట్టణ కేంద్రం, మండలాల లోని ప్రవేట్ పాఠశాలలు విద్యను పవిత్ర సేవగా కాకుండా లాభాల యంత్రంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులను నిస్సహాయ స్థితికి నెట్టేస్తున్నాయి అని బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుంభం నరేష్ అన్నారు ఆదివారం బిసి విద్యార్థి సంఘం సమావేశం లో అయన మాట్లాడుతూ.. ప్రవేట్ పాఠశాలలు పుస్తకాలు, నోట్ పుస్తకాలు, షూస్, టై, బెల్ట్, యూనిఫార్మ్‌ల పేరుతో వేలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తూ బహిరంగ దోపిడీకి పాల్పడుతున్నాయి.

ప్రభుత్వ నిబంధనలు, విద్యాశాఖ మార్గదర్శకాలు అన్నీ పక్కనబెట్టి, "మా పాఠశాలలో చదవాలంటే మా దగ్గరే కొనాలి" అంటూ తల్లిదండ్రులను బెదిరించే స్థాయికి కొన్ని ప్రవేట్ పాఠశాలలు దిగజారాయి. బయట మార్కెట్‌లో తక్కువ ధరకు దొరికే వస్తువులను అనేక రెట్లు అధిక ధరలకు అమ్మడం దోపిడీ కాక మరేమిటి? అని ప్రశ్నించారు.

ఇది సాధారణ అక్రమ వసూళ్ల సమస్య కాదు --- ఇది విద్యా మాఫియా సృష్టించిన దోపిడీ వ్యవస్థ. పేద, బడుగు, మధ్యతరగతి కుటుంబాలు పిల్లల చదువుకోసం అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకునే పరిస్థితికి చేరుకుంటున్నాయి. పిల్లల భవిష్యత్తును అడ్డుపెట్టుకుని డబ్బు దండుకోవడం అత్యంత అమానుషం,జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రవేట్ పాఠశాలలపై తక్షణ సోదాలు నిర్వహించి, భారీ జరిమానాలు విధించడంతో పాటు గుర్తింపును రద్దు చేయాలి. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని విద్యా వ్యాపారం కాదు ప్రవేట్ విద్యాసంస్థల దోపిడీని నివారించకపోతే బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, ముట్టడులు, నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక




సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 5 :

బాచుపల్లిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు.గార్డ్ ఆఫ్ ఆనర్, పాఠశాల పతాకావిష్కరణ, దీపప్రజ్వలన, ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుదేష్ణ మీరాల్ అతిథులకు స్వాగతం పలుకుతూ, విలువలతో కూడిన నాయకత్వాన్ని పెంపొందించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు శాస్త్రీయ నృత్యం, ఇన్వెస్టిచర్ ప్రాముఖ్యతను చాటిచెప్పే ప్రత్యేక ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. నూతన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి నాయకత్వ ప్రమాణం చేయించారు. హౌస్ కెప్టెన్లు తమ హౌస్‌ల లక్ష్యాలు, విజయాలను వివరించగా, విద్యార్థి నాయకులు పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న 1971 ఇండో--పాక్ యుద్ధ వీరుడు, భారత సైన్యంలో మాజీ కల్నల్, ప్రముఖ విద్యావేత్త, రచయిత కల్నల్ డాక్టర్ వి.ఆర్.కె. ప్రసాద్ (రిటైర్డ్) మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ, దేశభక్తి వంటి విలువలే గొప్ప నాయకత్వానికి పునాదులని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ఎస్‌హెచ్‌వో వి. నరసింహారావు విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల్లో కనిపించిన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని ఆయన అభినందించారు.పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ ఆడిటర్ శ్రీమతి నీలిమ మాట్లాడుతూ స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు పాఠశాలలో క్రమశిక్షణ పరిరక్షణతో పాటు వివిధ కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల యోగా ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కృతజ్ఞతా ప్రసంగం, జాతీయ గీతాలాపన అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థి నాయకులు గ్రూప్ ఫొటోలతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు బాధ్యత, నిజాయితీ, సేవాభావంతో కూడిన నాయక త్వాన్ని ప్రదర్శిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# హైదరాబాద్‌లో మేవెన్ సిలికాన్ అత్యాధునిక ప్రతిభా కేంద్రం ప్రారంభం

### సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ యువతకు కొత్త అవకాశాలు






ఉప్పల్, వార్త మిర్రర్ జూలై 4 : సెమీకండక్టర్ రంగంలో నైపుణ్య శిక్షణ అందిస్తున్న ప్రముఖ సంస్థ మేవెన్ సిలికాన్ హైదరాబాద్‌లోని అత్యాధునిక ప్రతిభా కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించింది. బెంగళూరులో 17 సంవత్సరాలుగా యువ ఇంజినీర్లకు శిక్షణ అందిస్తున్న సంస్థ తెలంగాణలో కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా రాష్ట్ర యువతకు మరింత చేరువైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ, తెలంగాణలో ఈ కేంద్రం ప్రారంభం కావడం రాష్ట్రంలోని ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, సెమీకండక్టర్ రంగంలో ఉపాధి అవకాశాలు మరింత విస్తరించేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. తెలంగాణ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యనిర్వాహక అధికారి కె. నితిన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బెంగళూరులో 17 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణం అనంతరం హైదరాబాద్‌లో కేంద్రాన్ని ప్రారంభించడం తెలంగాణలో సెమీకండక్టర్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నదానికి నిదర్శనమని పేర్కొన్నారు. భారత సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.గౌరవ అతిథిగా పాల్గొన్న మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, సమాచార సాంకేతిక రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ఇప్పుడు సెమీకండక్టర్ రంగంలోనూ అగ్రగామిగా నిలవడానికి ఇటువంటి శిక్షణా కేంద్రాలు దోహదపడతాయని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యనిర్వాహక అధికారి శివకుమార్ మాట్లాడుతూ, గత 17 సంవత్సరాలుగా తెలంగాణకు చెందిన వేలాది మంది విద్యార్థులు బెంగళూరులో శిక్షణ పొంది ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఇప్పుడు అదే నాణ్యమైన శిక్షణను హైదరాబాద్‌లోనే అందించడం తమ బాధ్యతగా భావించి ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, తెలంగాణ యువ ఇంజినీర్లకు ప్రపంచ స్థాయి శిక్షణ అందించడమే తమ లక్ష్యమని, ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలతో కలిసి రాష్ట్రంలో సెమీకండక్టర్ రంగ ప్రతిభను మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మూడు ప్రముఖ ఇంజినీరింగ్ విద్యాసంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ భాగస్వామ్యాల ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.గత 17 సంవత్సరాల్లో లక్ష మందికి పైగా విద్యార్థులకు శిక్షణ అందించిన ఈ సంస్థ, హైదరాబాద్ కేంద్రంలో సమీకృత వలయాల రూపకల్పన, వలయాల ధ్రువీకరణ, భౌతిక రూపకల్పన, అంతర్నిర్మిత వ్యవస్థల రూపకల్పన వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించనుంది.

# దేవరకొండలో విచ్చలవిడిగా కోచింగ్ సెంటర్లు..!

### అనుమతులు, నిబంధనలకు తూట్లు.. ఆకర్షణీయ ప్రకటనలతో అడ్మిషన్లు విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల ఆందోళన

దేవరకొండ జూలై 05 వార్తామిర్రర్

విద్యా సంవత్సరం ప్రారంభమైతే చాలు... అమాయక విద్యార్థులు, వారి తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, అకాడమీలు పుట్టుకొస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలు, ప్రముఖ విద్యాసంస్థల పేర్లు, గతంలో వచ్చిన ర్యాంకులు, మార్కులను ప్రచార సాధనంగా ఉపయోగిస్తూ అడ్మిషన్లు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దేవరకొండ పట్టణంలో ప్రధాన రహదారుల వెంట కోచింగ్ సెంటర్లకు సంబంధించిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు.ఇటీవల దేవరకొండలో అనేక ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు ప్రారంభమయ్యాయి. వీటిలో కొన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అవసరమైన అనుమతులు, భవన భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక సదుపాయాలు, అర్హత కలిగిన బోధనా సిబ్బంది వంటి అంశాలను పాటిస్తున్నాయా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### చదువుకే పరిమితమైన శిక్షణ..

తల్లిదండ్రుల కథనం ప్రకారం, ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు విద్యార్థులకు కోచింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే సైనిక్ స్కూల్ ప్రవేశ ప్రక్రియలో రాత పరీక్షతో పాటు క్రీడా నైపుణ్యం, శారీరక దారుఢ్యం, వైద్య పరీక్షలు వంటి అంశాలు కూడా కీలకమని ముందుగానే వివరించడం లేదని ఆరోపిస్తున్నారు.

పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత కూడా క్రీడా ప్రతిభ, శారీరక సామర్థ్యం వంటి ప్రమాణాల కారణంగా కొంతమంది విద్యార్థులు ప్రవేశం పొందలేకపోతున్నారని, దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



కోచింగ్ ప్రారంభం నుంచే ప్రవేశ విధానం గురించి పూర్తి అవగాహన కల్పించి, చదువుతో పాటు క్రీడలపై కూడా శిక్షణ ఇవ్వాలని వారు కోరుతున్నారు.

### అధికారులు స్పందించాలంటున్న ప్రజలు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోచింగ్ సెంటర్లకు అవసరమైన అనుమతులు, భద్రతా ప్రమాణాలు, అర్హత కలిగిన బోధనా సిబ్బంది, మౌలిక వసతులు ఉన్నాయా లేదా అనే అంశాలపై విద్యాశాఖ, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు మోసపోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం..

### - రాయికల్ సఖి సంకల్ప ఆధ్వర్యంలో 15 స్టాల్స్ ఏర్పాటు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 5

మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించి ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో సఖి సంకల్ప మహిళా కమ్యూనిటీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో 15 వ్యాపార స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపకురాలు సుకన్య సిద్ధార్థ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమలోని ప్రతిభను వెలికితీసుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్టాల్స్‌లో మహిళల చేత తయారైన వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్స్, జూట్ ఉత్పత్తులు, గృహోపయోగ వస్తువులు, ఫ్యాషన్ ఉత్పత్తులు తదితర వాటిని ప్రదర్శనతో పాటు విక్రయానికి ఉంచినట్లు పేర్కొన్నారు. సఖి సంకల్ప సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు డిజిటల్ స్కిల్స్, కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, టైలరింగ్, జూట్ బ్యాగ్ తయారీ, సోషల్ మీడియా ప్రమోషన్, ఈ-కామర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్క్ ఫ్రం హోమ్ అవకాశాలు వంటి పలు రంగాల్లో శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా త్వరలో రాయికల్‌లో సఖి సంకల్ప ఆధ్వర్యంలో జూట్ బ్యాగ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు సుకన్య సిద్ధార్థ్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పర్యావరణ హిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొని స్టాల్స్‌ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

# పంచమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

### స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ
### ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జూలై 05 ఆదివారం భానువాసరే జ్యేష్ట మాసం శుక్ల పక్షం పంచమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములోఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, వేముల రాజేష్, యాంసాని శంకరయ్య హరీష్ , అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి సొంత నిధులు

### - రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు చేసినా గుర్తింపు లేదన్న ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి
### - సీఎం సభకు ఆహ్వానం దక్కలేదు.. 2006లో మీ గెలుపు కోసం శ్రమించాం, మా సేవలను మరవద్దు







ఊర్కొండ, జూలై 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి తన సొంత నిధులతో సుమారు రూ.40 లక్షలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆలయం చుట్టూ సీసీ రోడ్లు నిర్మించడంతో పాటు మరుగుదొడ్లను ఏర్పాటు చేయించినట్లు చెప్పారు.ఆలయానికి ప్రతిరోజూ, ముఖ్యంగా పండుగల సమయంలో వేలాది మంది భక్తులు తరలివస్తుంటారని, గతంలో ఆలయం చుట్టూ మట్టి రోడ్లు ఉండటంతో వర్షాకాలంలో బురద, ఎండాకాలంలో దుమ్ము ధూళి కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని పేర్కొన్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ప్రభుత్వ నిధులు ఆశించకుండా తన సొంత ఖర్చుతో సీసీ రోడ్లు నిర్మించించి, భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లను ఏర్పాటు చేయించినట్లు వివరించారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ప్రస్తావిస్తూ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన తనను సభకు ఆహ్వానించకపోవడం బాధ కలిగించిందన్నారు. ప్రజాసేవ, ఆధ్యాత్మిక సేవ చేస్తున్న వారిని రాజకీయాలకు అతీతంగా గుర్తించి గౌరవించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అభిప్రాయపడ్డారు.అదే విధంగా 2006లో రేవంత్ రెడ్డి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో తాను సర్పంచ్‌గా ఉన్నానని, ఆయన విజయానికి రాత్రింబవళ్లు శ్రమించి కార్యకర్తలతో కలిసి పనిచేశానని గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో తమ వంతు కృషి ఎంతో ఉందని, గతంలో చేసిన సేవలను మరవకుండా గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ప్రజాసేవ, ఆలయాల అభివృద్ధి, గ్రామాభివృద్ధే తన లక్ష్యమని, గుర్తింపు కోసం కాకుండా సేవాభావంతో పనిచేస్తున్నానని ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. అయితే సమాజానికి చేసిన సేవలను గుర్తించి ప్రోత్సహిస్తే మరింత మందికి సేవా కార్యక్రమాలు చేపట్టే స్ఫూర్తి లభిస్తుందని ఆయన అన్నారు.

# చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం చైర్మన్ గా కుమార్ యాదవ్ నియామకం





వార్త మిర్రర్,శంకర్‌పల్లి; జూలై 05 శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ నూతన చైర్మన్ గా కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఆదివారం ఆలయ ఆవరణలో ధర్మకర్త వెంకటేశ్వరరావు (వీడియోరావు) నూతన కమిటీ చైర్మన్, సభ్యులను స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, భక్తులకు ఎలాంటి లోటు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు కల్పిస్తామని వారు చెప్పారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు, మాజీ కమిటీ సభ్యులు ఉన్నారు.

# మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నాచారం, జులై 5, వార్త మిర్రర్ :

మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, జేఎంఆర్ సేవా సంస్థ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నాచారం డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కులసంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్ సభ్యులు, వివిధ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు రవి నాయక్, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కన్వీనర్ నల్లా రాధాకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, బిజెపి సీనియర్ నాయకులు బెక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, ఎనుముల మహేష్, జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రవీందర్ సాగర్, మల్కా ప్రకాష్, అనితా రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఫణీంద్ర అభిషేక్ గౌడ్, పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, దయ గౌడ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా హాజరైన నాయకులు మరియు ప్రజాప్రతినిధులు రాగిరి మోహన్ రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్ర వేదికపై కళా వైభవం చాటిన జిల్లెల్ల వాసి

### - తాడెం భరత్ కుమార్

కల్వకుర్తి, జూలై 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికపై నిర్వహిస్తున్న 99 రోజుల సాంస్కృతిక ఉత్సవాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన జానపద గాయకుడు తాడెం భరత్ కుమార్ తన గాన ప్రతిభతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు.ఆయన ఆలపించిన జానపద గీతాలకు సభికుల నుంచి ఘన స్పందన లభించింది. కార్యక్రమం అనంతరం జానపద గాయకుడిగా ఆయనకు ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయి వేదికపై జిల్లెల్ల గ్రామ యువ కళాకారుడు తన ప్రతిభను చాటుకోవడం పట్ల గ్రామస్థులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు భరత్ కుమార్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# అక్కినపెల్లి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 15జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన అక్కినపెల్లి రామస్వామి కుమారుని వివాహ వేడుక శుక్రవారం రోజున కోరుట్ల పట్టణం లోని శ్రీ విరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణం లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో రామస్వామితో కలిసి చదువుకున్న మిత్రులు ముఖ్య అతిథిలుగా హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి మిత్రులు, వార్త మిర్రర్ రిపోర్టర్ తిరుమల శంకర్, పొట్టవత్తిని నాగభూషణం, అనుమల్ల నాగభూషణం, నిస్సరోద్దీన్, రాజమహ్మద్, అఖిల్, సాబీర్ పాషా, పొలాస సురేష్, గుండా వేంకటేశం, పందిరి రాజశేఖర్ పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ పై నిరాదార ఆరోపణలు మానుకోవాలి

### -కాంగ్రెస్ నాయకులు తుంగపిండి రాజేష్ కుమార్-



వార్త మిర్రర్, మందమర్రి జూలై5:

చెన్నూర్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి పై బీఆర్ఎస్ నాయకులు నిరాదార ఆరోపణలు చేయడం వెంటనే మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు దళితరత్న తుంగపిండి రాజేష్ కుమార్ హితవు పలికారు. ఆదివారం పట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఎంవి గుణ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గతంలో చెన్నూర్ నియోజకవర్గశీ అభివృద్ధికి దూరంగా ఉండగా ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులను పరుగులు పెట్టించిన ఘనత వివేక్ వెంకట స్వామికి దక్కు తుందన్నారు. మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన లెదర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు మంత్రి వివేక్ వెంకటస్వామి విశేష కృషి చేస్తున్నారని త్వరలోనే లెదర్ పార్క్ అందుబాటులోకి వచ్చి అనేకమంది యువకులకు ఉపాధి కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లెదర్ పార్క్ స్థలం అక్రమణకు గురి కాకుండా సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేసి లెదర్ పార్క్ అభివృద్ధికి కృషి కృషి చేశాడన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి యువతకు నైపుణ్యం పై శిక్షణ ఇచ్చి జర్మనీలో ఉపాధి కల్పించేందుకు విశేష కృషి చేశాడన్నారు చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధికి నిరుద్యోగ యువత ఉపాధికి బాటలు వేస్తున్న వివేక్ వెంకటస్వామిపై బీఆర్ఎస్ నాయకులు చౌకబారు ఆరోపణలు మానుకొని అభివృద్ధి పనులకు సహకరించాలని సూచించారు. లేకుంటే బిఆర్ఎస్ నాయకులకు చెన్నూరు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.



# శ్రీ రాధాక్రిష్ణ ఆలయ క్షేత్రం

### క్రిష్ణగిరి పాదాల గుట్ట అభివృద్ధికి రూ.పదివేల విరాలం... లాయర్ శ్రీనివాస్ కు అభినందనలు

వార్త మిర్రర్, శంకర్ పల్లి మున్సిపల్ , జులై-5 :

సనాతన కాలం నాటి శ్రీ రాధాక్రిష్ణ ఆలయ క్షేత్రం, క్రిష్ణగిరి పాదాల గుట్ట అభివృద్ధికి ఆదివారం నాడు గుబ్బడి పత్తెపురం గ్రామానికి చెందిన న్యాయవాది మేకల శ్రీనివాస్ రూ.పదివేల నూట పదహార్ల ను ఆలయ కమిటి వారికి ఇవ్వడం జరిగింది. ఇటీవల జూన్ 29 పౌర్ణమి పర్వదినం రోజున శంకర్ పల్లికి చెందిన కీ.శే.సాయిలు, పద్మమ్మల పేరిట గుట్టపై వారి కుమారుడు మరకత శివలింగ నామకరణ భక్తుడు, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్, కుమార్తె టీచర్ కళావతి ఆద్వర్యంలో జరిగిన స్వామివారి పాదాల స్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా హాజరైన శ్రీశ్రీశ్రీ యోగేష్ ప్రభూజీ సమక్షంలో న్యాయవాది మేకల శ్రీనివాస్ ఈ విరాలం ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా ఈ నెల ఆదివారం 5వ తేదీన ఆలయ ప్రాంగణంలో కమిటీ వారికి ఆ డబ్బులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార కర్త, మరకత శివలింగ నామకరణ భక్తుడు, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన ఊరును, కన్న తల్లిదండ్రులను మరచి పోవద్దన్న శ్రీరాముని మార్గాన్ని అనుసరించి న్యాయవాది మేకల శ్రీనివాస్ ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని మరియు హర్షనీయమని పొగిడారు. ఈ కార్యక్రమంలో ఆర్.రామ లక్ష్మయ్య, భూపతి రెడ్డి, ముదిరాజ్ జంగయ్య, ఆర్.రాజు, సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు-2 కార్తీక్ తదితరులు పాల్గన్నారు.



# పండగ షాపింగ్‌కు కోత!



రోజురోజుకూ పెరుగుతున్న ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. దీంతో జనం ఖర్చులు తగ్గించుకునే ఆలోచనలో ఉన్నారు. తాజాగా జరిగిన ఓ సర్వేలో ఈ విషయమే వెల్లడైంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో కొద్దిశాతం మంది మాత్రమే ఈ దసరా, దీపావళి సీజన్‌లో గతేడాదితో పోలిస్తే షాపింగ్ బడ్జెట్ పెంచే అవకాశం ఉందని 'యుగవ్ ఇండియా' సర్వే తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 31 శాతం మంది మాత్రమే 2022తో పోలిస్తే ఈ సీజన్‌లో ఎక్కువ మొత్తం ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. అయితే, పోయిన సంవత్సరం ఈ సంఖ్య 36 శాతం. ఇక రెండు వంతుల మంది మాత్రం.. గత ఏడాదితో పోలిస్తే తమ ఇంటి ఖర్చులు బాగా పెరిగినట్టు వాపోయారు. కాగా, ఈ సర్వే కోసం ఆన్‌లైన్ ద్వారా 2,000 మంది నుంచి



# జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.


# బిర్యానీలో నిమ్మరసం పిండుకుంటున్నారా..



సాధారణంగా నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటున్నారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ, ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణుల చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పాల ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడంవల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది. రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుందంటున్నారు. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు. శరీరంలో ఎసిడిటీని

# డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్‌యీడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లో మసకగా ఉండే చోట్ల వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝఱఅతీశీఎశీ-ఱఎం.ఝశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.






# ఇంట్లోనేపిజ్జా చేసుకునేలా సరికొత్త మేకర్!

ఈ రోజుల్లో ఇంట్లోనే పిజ్జా మేకర్ ఉండాలని కోరుకుంటున్నారు పిజ్జా లవర్స్. ఈ ప్రొఫెషనల్ ఓవెన్ వంటగదిలో ఉంటే.. ఇష్టమైన పిజ్జాలను నచ్చిన విధంగా తయారు చేసుకోవచ్చు. మెషిన్ దిగువన ఉండే డ్యూయల్ హీటింగ్ ఎలిమెంట్స్ పైనున్న సిరామిక్ పిజ్జా ట్రేని వేడి చేస్తాయి. ఈ బేకింగ్ స్టోన్ పిజ్జాని వేగంగా గ్రిల్ చేస్తుంది. లో, హై, మీడియం అనే ఆప్షన్స్‌తో రూపొందిన ఈ మేకర్.. ఉపయోగించడం చాలా సులభం. పై మూడు ఆప్షన్స్‌తో టెంపరేచర్‌ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనిలో సుమారుగా 11 అంగుళాల పిజ్జాను తయారు చేసుకోవచ్చు. ఇదే మోడల్‌లో కలర్స్, ఆప్షన్స్ వేరువేరుగా ఉండే డివైస్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

# దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం!



ఇది మన దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం. జార?ండ్‌లోని రామ్‌గఢ్ గ్రామంలో సోన్ నదీ తీరానికి చేరువలో పొంరా పహాడ్ కొండ మీద కొలువై ఉన్న ఈ దేవాలయం క్రీస్తుశకం 108 సంవత్సరం నాటిది. ఇది శాక్తేయ ఆలయం. ఇందులో కొలువై ఉన్న దుర్గాదేవిని ముండేశ్వరీదేవిగా పిలుస్తారు. అందువల్ల ఈ ఆలయం ముండేశ్వరీ ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఇదే ఆలయంలో శివుడు మండలేశ్వరుడిగా కొలువై పూజలందుకుంటున్నాడు. అసలు ఇక్కడి ముండేశ్వరి మొదటి పేరు మండలేశ్వరి అని, ముండుడు అనే రాక్షసుణ్ణి సంహరించడం వల్ల ముండేశ్వరి అనే పేరువచ్చిందని చెబుతారు. ఈ పురాతన ఆలయాన్ని 1915 సంవత్సరం నుంచి భారత పురాతత్త్వ శాఖ పరిరక్షిస్తూ వస్తోంది. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి, వసంత నవరాత్రులు, శరన్నవరాత్రులు జరుగుతాయి.